నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
# తెలంగాణ జిల్లాలు
మంగళవారం, 06 ఫిబ్రవరి, 2024 | పేజీలు - 4


## రైలు సాధనకై ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయాలి



వివరాలు 3లో






2లో

### ప్రతిష్టాత్మకంగా..
# మేడారం జాతర
## భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు

- జాతరకు వచ్చేవారికి మెరుగైన రవాణా వసతి
- 51 ప్రదేశాలు.. 6 వేల బస్సులు
- మేడారం సందర్శించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, ధనసరి సీతక్క

దేశంలోనే కుంభమేళా తర్వాత అతి పెద్దదైన మేడారం జాతరకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, ధనసరి సీతక్క చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా తీసుకున్నట్లు వివరించారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి 21 నుండి 24 వరకు జాతర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులను చేర వేయడానికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విస్తృత ఏర్పాట్లు చేస్తున్నదని చెప్పారు. సోమవారం మంత్రులు పొన్నం ప్రభాకర్, ధనసరి అనసూయ సీతక్క.. మేడారం గద్దెలను దర్శించుకుని మీడియా సమావేశంలో మాట్లాడారు. **– ములుగు (నేటి ఫోకస్ న్యూస్)**



## పది ఫలితాల్లో
# 100% ఉత్తీర్ణత కావాలి

- జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్
- ప్రత్యేక తరగతుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**నేటి ఫోకస్ న్యూస్, నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జయశంకర్ ఫిబ్రవరి 5:** ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో విద్యార్థుల ఉత్తీర్ణత 100% నికి చేరుకోవాలని నాగర్ కర్నూల్ కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు. పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పదో తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులను సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతుల సబ్జెక్టుల వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

వివరాలు 2లో

## జంగాల కాలనీ అభివృద్ధిపై
# ప్రత్యేక దృష్టి
### ఎమ్మెల్యే మెగా రెడ్డి



2లో

# ప్రతిష్ఠాత్మకంగా మేడారం జాతర

**ములుగు (నేటి ఫోకస్ న్యూస్)ఫిబ్రవరి 05:** దేశంలోనే కుంభమేళా తర్వాత అతి పెద్దదైన మేడారం జాతరకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, ధనసరి సీతక్క చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నట్లు వివరించారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి 21 నుండి 24 వరకు జాతర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులను చేర వేయడానికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విస్తృత ఏర్పాట్లు చేస్తున్నదని చెప్పారు. సోమవారం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.. మేడారం గద్దెలను దర్శించుకున్నారు. గట్టమ్మను దర్శించుకున్నారు. తదుపరి ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రులు మీడియా సమావేశంలో మాట్లాడారు. 51 ప్రదేశాల నుంచి బస్సులు రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలు అయిన వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం, నిజామాబాద్, హైదరాబాద్ మొదలగు 51 ప్రదేశాల ద్వారా రానున్న భక్తులను చేరవేసేందుకు ప్రత్యేక జాతర క్యాంపులను నిర్వహిస్తున్నామని మంత్రులు తెలిపారు. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక బస్సులను నడిపేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందని చెప్పారు. రాష్ట్రంతోపాటు.. పొరుగు రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై, అమ్మవారి దీవెనలు పొందుతారని తెలిపారు. జాతర ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసికి 2.25 కోట్ల నిధులను మంజూరు చేసిందన్నారు.



**ఉచిత ప్రయాణంతో పెరుగనున్న భక్తులు**

మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించినందున గత జాతరతో పోలిస్తే 50% పెరుగుదల ఉంటుందని అంచనా వేశామని మంత్రులు తెలిపారు. దానికి అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచామన్నారు. 2020 సంవత్సరంలో 3382 బస్సులు నడపగా, ఈ ఏడాది సుమారు 50 లక్షల మంది భక్తగులు హాజరవుతారనే అంచనాతో 6 వేల ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించినట్టు చెప్పారు. ఫిబ్రవరి 18 నుంచి 25 వరకు రాష్ట్రంలోని వివిధ ప్రదేశాల నుండి బస్సులు నడుస్తాయని వివరించారు.

**భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు**

ప్రయాణికుల సౌకర్యార్థం క్యూలైన్ల ఏర్పాటు, తాగునీటి సౌకర్యం, నిఘా కెమెరాలు, వినోదం కోసం ఎల్‌సీడీ స్క్రీన్లు, బహిరంగ ప్రకటనల వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రులు పొన్నం, సీతక్క తెలిపారు. 47 క్యూలైన్లతో వివిధ ప్రాంతాలకు బస్సుల ఏర్పాటు చేస్తున్నామన్నారు. నార్లాపూర్ చింతల్ నుండి మేడారానికి ఉచిత బస్సుల సౌకర్యం కల్పించామని చెప్పారు. సత్వర ప్రయాణానికి ఎక్కడా ఆగకుండా 12 స్పెషల్ చేజింగ్ వాహనాలతో అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేస్తామన్నారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక క్రేన్లు, ట్రాక్టర్లు, వాటికి సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నామని, వారికి మేడారం, తాడ్వాయిలో సబ్సిడీ రేట్లతో క్యాంటీన్ సౌకర్యం, విశ్రాంతి కొరకు తాత్కాలిక విశ్రాంతి గదుల ఏర్పాటు చేస్తామన్నారు. మేడారం జాతరను విజయవంతం చేసేందుకు సుమారు 15 వేల వివిధ శాఖల అధికారులు, సూపర్‌వైజర్లు, సిబ్బందితో ఆర్టీసీ సిద్ధంగా ఉందని మంత్రులు పొన్నం, సీతక్క చెప్పారు.

# జీవ, భౌతికశాస్త్ర పాఠ్యాంశాల పట్ల విద్యార్థులకు ఆసక్తిని పెంచేలా విద్యా బోధన జరపాలి

● జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం గోవిందరాజులు

**నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జయశంకర్ ఫిబ్రవరి 5:** జీవ,భౌతికశాస్త్ర పాఠ్యాంశాల పట్ల విద్యార్థులకు ఆసక్తి పెంచేలా సైన్సు ఉపాధ్యాయుల విద్యా బోధన ప్రయోగాలతో జరగాలని డీఈవో డాక్టర్ గోవిందరాజులు అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ సైన్స్ అకాడమీ వారి సహకారంతో జిల్లాలోని జీవశాస్త్రం, భౌతిక రసాయన శాస్త్రం ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణా తరగతులను సోమవారం నాగర్ కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఐదు రోజుల జిల్లాస్థాయి భౌతిక రసాయన, జీవశాస్త్ర ప్రయోగాల శిక్షణా తరగతులను డీఈఓ గోవిందరాజులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఈవో గోవిందరాజులు మాట్లాడుతూ.... రసాయన, జీవశాస్త్ర ప్రయోగాల ప్రయోగాల ద్వారా విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా బోధన చేయడం లో భాగంగా సైన్స్ ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యం పెరుగుతుందని, తద్వారా మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. ప్రధానంగా పర్యావరణ పరిరక్షణకు సంబంధించి విద్యార్థులకు సంపూర్ణ అవగాహన కల్పించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఐదు రోజుల శిక్షణలో ఉపాధ్యాయులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. జిల్లా విద్యా శాఖ, సైన్స్ అకాడమీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఐదు రోజుల శిక్షణా కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో శిక్షణ తరగతులకు హాజరు కావాలన్నారు. తరగతి గదిలో ప్రయోగాలు చేయడం వల్ల విద్యార్థులు వాస్తవ-ప్రపంచ అనువర్తనాలు మరియు ఫలితాలను చూడడం ద్వారా సైద్ధాంతిక భావనలను బాగా అర్థం చేసుకోవడంలో సహాయపడుతుందన్నారు. సైన్స్ ల్యాబ్‌లు విద్యార్థులకు ప్రయోగాత్మక అనుభవాలను అందిస్తాయని, శాస్త్రీయ భావనలతో చురుకుగా పాల్గొనడానికి, ప్రయోగాలు చేయడానికి మరియు ఆచరణాత్మక నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి వీలు కల్పిస్తాయన్నారు. గతంలో పాఠశాలలకు అందించిన సైన్స్ పరికరాలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. సైన్స్ మానవుల నిత్య జీవితంలో భాగమైందని అందుకు విద్యార్థి దశ నుండి సైన్స్ పై మక్కువ పెంచేలా సైన్స్ ఉపాధ్యాయులు చొరవ చూపాల్సి ఉంటుందన్నారు. ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు ఉన్నటువంటి జీవశాస్త్ర మరియు భౌతిక రసాయన శాస్త్రల ప్రయోగ కృత్యాలను ఉపాధ్యాయులు మొదటిరోజు వర్క్ షాప్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నాగరాజ్, సైన్స్ అకాడమి మాస్టర్ ట్రైనర్స్ డాక్టర్ ఎస్.రేవతి, సత్యానందం, శోభారాణి, భౌతిక రసాయన జీవశాస్త్ర ఉపాధ్యాయుల జిల్లా అధ్యక్షులు పలువురు ఉపా ధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## పది ఫలితాల్లో 100% ఉత్తీర్ణత కావాలి

**నేటి ఫోకస్ న్యూస్, నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జయశంకర్ ఫిబ్రవరి 5:** ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో విద్యార్థుల ఉత్తీర్ణత 100% నికి చేరుకోవాలని నాగర్ కర్నూల్ కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు. పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పదో తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులను సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతుల సబ్జెక్టుల వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక తరగతులకు హాజరయ్యే సబ్జెక్ట్ ఉపాధ్యాయుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ప్రస్తుతం పదవ తరగతిలో 123 మంది విద్యార్థులు చదువుతున్నారని, గత సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో 90 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మద్దిలేటి కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉపాధ్యాయులతో మాట్లాడుతూ... పదో తరగతి ఫలితాలు గతేడాది కంటే మెరుగు ఉడాలన్నారు. పక్క ప్రణాళిక ప్రకారం చేసిన బోధన ను మిగిలిన 32 రోజుల పని దినాల్లో రివిజన్ చేయించాలన్నారు. వెనుకబడిన విద్యార్థుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు. గతేడాది కంటే ఇంకా మెరుగైన ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు. పరీక్షలకు ఇంకా 42 రోజుల సమయం ఉందని, అంతలోపు పాఠ్యాంశాలలో వెనుకబడిన విద్యార్థులను పాస్ అయ్యే స్థాయికి తీసుకురావాలన్నారు. ఆంగ్లం, గణితంలో చురుగ్గా ఉన్న విద్యార్థులు మిగతా అన్ని సబ్జెక్టులలో మంచి మార్కులు సాధిస్తారని చెప్పారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా ప్రతిరోజు పాఠశాలల్లో ఉదయం, సాయంత్రం నిర్వహించే ప్రత్యేక తరగతులకు క్రమం తప్పకుండా హాజరు కావాలన్నారు. ఉపాధ్యాయులు చెప్పే ప్రతి అంశంపై శ్రద్ధ చూపాలన్నారు. పరీక్షల్లో చక్కని ప్రతిభ చూపి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.

## జంగాల కాలనీ అభివృద్ధిపై
# ప్రత్యేక దృష్టి

● ఎమ్మెల్యే మెగా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):** వనపర్తి పట్టణంలోని 8వ వార్డులో గల జంగాల కాలనీ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. గుట్టపై గల జంగాల కాలనీలో ని వీధుల వెంట సోమవారం ఆయన తిరిగి వారి ఇండ్లను పరిశీలించారు. వీలైనంత త్వరగా ఈ కాలనీలలో పూర్తి మౌలిక వసతులను ఏర్పాటు చేస్తామని ఆయన వారికి హామీ ఇచ్చారు. బుడగజంగాలు, బుడబుక్కలు, మొండివాళ్లు కేవలం ఓట్ల కోసమే వాడుకునే వారు కాదని వారికి కూడా మంచి జీవన విధానాన్ని అందించేందుకు తాను కట్టుబడి ఉంటానని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు విభూది నారాయణ చీర్ల సత్యం సాగర్,మాజీ జెడ్పిటిసి సభ్యులు గొల్ల వెంకటయ్య యాదవ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేటి ఫోకస్ న్యూస్



# ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీలను అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్



**నేటి ఫోకస్ న్యూస్, నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జయశంకర్ ఫిబ్రవరి 5:** జిల్లాలో ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీ(ఎఫ్ఎల్సీ) ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నేటి నుంచి ఈనెల 14వ తేదీ వరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకప్ ను అత్యంత పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం నుండి వచ్చిన ఇంజనీరింగ్ అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి ఉదయ్ కుమార్ సూచించారు. సోమవారం ఉదయం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ప్రారంభమైన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి స్థాయి తనిఖీల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... భారత ఎన్నికల కమిషన్ నియమించిన నోడల్ అధికారి( అదనపు కలెక్టర్ రెవిన్యూ) కే సీతారామారావు పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా ప్రక్రియ కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు. రానున్న నాగర్ కర్నూలు పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని వివిధ పార్టీల నాయకుల సమక్షాన చేపడుతున్న ఈవీఎం తనిఖీ కార్యక్రమల వివరాలను అదనపు కలెక్టర్ తో తెలుసుకున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలు నమోదు చేయాలని సూచించారు. భద్రత, తదితర అంశాల ఏర్పాటుపై సూచనలు చేశారు. కేవలం ఈవీఎంల తనిఖీల విధుల కోసం నిర్వహించిన అధికారులను మాత్రమే, అది కూడా ప్రత్యేక పాసులు జారీ చేసిన వారిని మాత్రమే లోపలికి అనుమతించేలా చర్యలు చేపట్టాలని, ఏ ఒక్కరి సెల్ఫోన్లను అనుమతించొద్దని కలెక్టర్ భద్రత సిబ్బందిని ఆదేశించారు. నాగర్ కర్నూలు జిల్లాలోని అచ్చంపేట, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో అసెంబ్లీ ఎన్నికల్లో వినియోగించిన 1300 ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ యంత్రాలను రానున్న పది రోజుల్లో బ్యాలెట్ యూనిట్ కంట్రోల్ యూనిట్ వివి ప్యాట్ ల పూర్తిస్థాయి పనితీరు తనిఖీలు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈవీఎంల పనితీరు, మాక్ పోలింగ్ తదితర అంశాల ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ సూచించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద భద్రపరిచిన వివి ప్యాట్ల గోదామును కలెక్టర్ తనిఖీ చేసి రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే సీతారామారావు, కేంద్ర ఎన్నికల సంఘం నుండి వచ్చిన ఈవీఎంల ప్రత్యేక ఇంజనీర్ అధికారులు అమోద్ కుమార్, జావిద్ అత్తర్, అనీష్ యాదవ్, ఆర్ శీను వారి బృందం, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు జాకిర్ ఆలీ, కార్తీక్ కుమార్, డీటీలు రఘు, బాలరాజ్, ఈడియం నరేష్, ఎన్ఐసి కోఆర్డినేటర్ అర్షద్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బాలకృష్ణ, కురుమయ్య, హుస్సేనయ్య తదితరులు పాల్గొన్నారు.

# మూవీ-టీవీ ఎన్నికలలో వైస్ ప్రెసిడెంట్ అభ్యర్థిగా నామినేషన్ ధాఖలు



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఫిబ్రవరి 05:** బోనకల్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ రాథోడ్ హైదరాబాదులో ఫిబ్రవరి 11వ తారీకు న జరుగుతున్నటువంటి తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ ఎన్నికలలో పృధ్వీరాజ్ ప్యానెల్ లో వైస్ ప్రెసిడెంట్ అభ్యర్థిగా సోమవారం చిక్కడపల్లిలోని లేబర్ కమిషనర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమానికి బెస్ట్ కమెడియన్ 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీరాజ్ మరియు క్యారెక్టర్ ఆర్టిస్ట్ శుభోదయం సుబ్బారావు యూనియన్ ఆల్ కమిటీ చైర్మన్ నందూరి రాము, జబర్దస్త్ కమెడియన్ గడ్డం నవీన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ... మూవీ టీవీ ఎన్నికల్లో శ్రీనివాస్ రాథోడ్ వైస్ ప్రెసిడెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేయడం సంతోషకరమైన విషయం అని ఎందుకంటే రాథోడ్ యూనియన్ ఫౌండర్ మెంబర్ అని గతంలో ఈసీ మెంబర్గా మరియు వైస్ ప్రెసిడెంట్ గా తన సేవలను యూనియన్ కు అందజేశారని , యూనియన్ సభ్యులు శ్రీనివాస్ రాథోడ్ కి మద్దతుగా నిలిచి తను చేసిన సేవలను గుర్తించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. శ్రీనివాస్ రాథోడ్ మాట్లాడుతూ.. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఎన్నికలలో నాకు వైస్ ప్రెసిడెంట్ గా అవకాశం ఇచ్చిన పృథ్వీరాజ్ కి ధన్యవాదాలు తెలుపుతూ.... మూవీ టీవీ ఆర్టిస్ట్ యూనియన్ సభ్యులు నాకు అండగా నిలవాలని యూనియన్ కి ఎంతో సేవ చేశానని ఆ సేవను గుర్తించి ప్రతి ఒక్కరు నా గెలుపుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కొత్త రంగుల ప్రపంచం హీరోయిన్ శ్రీలు పలు ఆర్టిస్టులు దాసరి పద్మ రేఖ, ఎస్సారెస్ ప్రసాద్ , నాయుడు, జూనియర్ శోభన్ బాబు, రజిని శ్రీ కల, రామ్మోహన్, గోపాలకృష్ణ, సౌదామని, ర్యాలీ మోహన్రావు, సత్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## శివస్వాముల అన్నదానానికి ఎమ్మెల్యే లక్ష రూపాయల విరాళం



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)**

వనపర్తి పట్టణంలోని చింతల హనుమాన్ ఆలయంలో ఉన్న శివమాల దీక్షపరులకు నిత్యాన్నదానానికి సంబంధించి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు.సోమవారం ఉదయం చింతల హనుమాన్ ఆలయంలో గల శివాలయాన్ని దర్శించుకున్న ఆయన శివుడికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం శివమాల దీక్ష చేపట్టిన స్వాములతో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా శివమాల దీక్ష చేపట్టిన స్వాములకు నిత్య అన్నదానానికి సంబంధించి లక్ష రూపాయల విరాళాన్ని ఆయన నగదు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెగా రెడ్డికి శివ స్వాములు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## రైలు సాధనకై ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయాలి

- ఎన్ఆర్ఎస్ఎస్ నాగర్ కర్నూల్ పొలిటికల్ జేఏసీ ఇంచార్జ్ ధన్నోజు అరవింద్ చారి

**నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జయశంకర్ పిబ్రవరి 5:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సోమవారం రోజున అంబేద్కర్ చౌరస్తాలో రైల్వే సాధనకై ఏర్పాటు చేసిన పోస్టర్స్ విడుదలకు ముఖ్య అతిథిగా ఎన్ ఆర్ ఎస్ ఎస్ ఉపాధ్యక్షులు నీలం కృష్ణ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ రైలు సాధనకై ప్రజా చైతన్య యాత్ర వాల్ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది, దీనిలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా ఎన్ ఆర్ ఎస్ ఎస్ ఇన్చార్జ్ దన్నోజు అరవింద్ చారి ఈ సందర్భంగా మాట్లాడుతూ వనపర్తి, గద్వాల మాచర్ల, ఆరేపల్లి కడుకుంట్ల, గోపాల్ పేట నాగర్ కర్నూల్ కల్వకుర్తి దేవరకొండ మీదుగా డోర్నకల్ వరకు రావాలని గత 40 సంవత్సరాలుగా పోరాటం జరిగిందని మధ్యలో కొన్ని అనివార్య కారణాల వలన ఉద్యమం ఆగిందని మళ్లీ ఇప్పుడు ముకురాల శ్రీహరి ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృతం చేస్తామని అన్నారు. గతంలో గెలిచిన ఎంపీలు గెలవకముందు రైల్వే లైన్ వేయిస్తామని హామీ ఇచ్చి పార్లమెంటులో మాట్లాడకపోవడం దురదృష్టకారం అన్నారు, ఎంపీ ఎలక్షన్లు సమీపిస్తుండటంతో అబద్ధపు హామీలు ఇస్తే ప్రజలు ఊరుకునే సమస్య లేదని ఓటు ద్వారా బుద్ధి చెబుతారని అన్నారు జరగబోయే పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో బడ్జెట్ కేటాయింపు జరగాలని అన్నారు దీనికి అన్ని రాజకీయ పార్టీ ల మద్దతు ఉద్యోగస్తుల మద్దతు ప్రజా సంఘాల మద్దతు అన్ని సామాజిక వర్గాల మద్దతు కావాలని ఎవరైతే రైల్వే లైన్ గురించి నాగర్ కర్నూల్ జిల్లాకు కచ్చితంగా హామీ ఇస్తారో వారికి ఎన్ ఆర్ ఎస్ ఎస్ మద్దతు ఉంటుందని ఎన్ ఆర్ ఎస్ ఎస్ నాగర్ కర్నూల్ జిల్లా ఇంచార్జ్ దన్నోజు అరవింద్ చారి అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నీలంకృష్ణ బి,రమేష్ ఎం శ్రీను సూర్యనారాయణ, కృష్ణమోహన్, మల్లేష్ మరియు ఎన్ఆర్ఎస్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

- నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్



**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:** నాచారం డివిజన్ లో వి ఎస్ టి కాలనీలో భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి 10 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ నూతన పైపులైన్ల పనులను నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ పర్యవేక్షించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ మాట్లాడుతూ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తొందరలోనే పూర్తి చేసి రోడ్డు కూడా వేయిస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో %దీ=బా% సీనియర్ నాయకులు సాయి జన్ శేఖర్ సుగుణాకర్ రావు కట్ట బుచ్చన్న గౌడ్ సువర్ణ వాసు సూపర్వైజర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యుల ముఖ్య సమావేశం

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఫిబ్రవరి 05:** బోనకల్ సోమవారం మండల కేంద్రంలోని పంతంగి శ్రీనివాస చారి స్వగృహంలో బోనకల్ మండల విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు కొండపర్తి వీరభద్రా చారి అధ్యక్షతన తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం (రి.నెంబర్ 329/2021 )సభ్యుల ముఖ్య సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో ఈనెల 11వ తేదీ ఆదివారం రోజు మధ్యాహ్నం 1-00 గంటకు తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం బోనకల్ మండల నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు. వడ్ల. హనుమాన్,మరియు జిల్లా అధ్యక్షులు అలవాలా.నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి.దేవరకొండ. రమాదేవి, అనుగోజు. నరహరి చారి కొత్తూరు. రామాచారి, తాటికొండ. రవీంద్రాచారి ఆధ్వర్యంలో సంఘ సభ్యుల సమక్షంలో ఎన్నుకోవాలని నిర్ణయించడం జరిగినది.కావున మండలంలోని విశ్వబ్రాహ్మణ



సోదరీ, సోదరీమణులు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు రావుట్ల సత్యనారాయణ చారి,పంతంగి శ్రీనివాసచారి, రావుట్ల వెంకటాచారి,నంచర్ల నరసింహ చారి, చిట్యాల రాజయ్యచారి ,మేడిద శ్రీనివాసచారి, వజ్రాల రాధాకృష్ణ చారి,చిట్టునోజు.సతీష్ చారి , రావుట్ల. కోటాచారి,రావుట్ల. లక్ష్మా చారి, పంతంగి. సురేష్ చారి, వెలది. రామాచారి,సాతెల్లి. నాగేశ్వరరావు చారి తదితర మండల నాయకులు ఈ సమావేశం లో పాల్గొన్నారు. కావున విశ్వ బ్రాహ్మణ, విశ్వ ఖర్మ, సంఘ సభ్యులందరు ఈ సమావేశం లో పాల్గొని కార్యక్రమం ను జయప్రదం చేయవలసినదిగా కోరుచున్నాము.

# పోలీస్,ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ విజయవంతం

## ● క్రికెట్లో విజేతగా నిలిచిన పోలీస్ టీం

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఫిబ్రవరి 05:** మండలంలోని పోలీస్,ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని ఆల్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద క్రికెట్ నిర్వహించడం జరిగింది.ఇరుజట్లు క్రికెట్లో పోటీ పడగా పోలీస్ టీం ప్రెస్ క్లబ్ పై విజయం సాధించింది.ఎస్సై సాయికుమార్ పోలీసు టీంకు కెప్టెన్ గా వ్యవహరించారు. ఇరు జట్ల క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా క్రికెట్ క్రీడలో పాల్గొనడం జరిగింది.ఎస్సై సాయికుమార్ మాట్లాడుతూ క్రీడలలో క్రికెట్ క్రీడలు పాల్గొన్న ప్రెస్ క్లబ్ సభ్యులకు తమ అభినందనలు తెలియజేస్తూ స్నేహపూర్వక వాతావరణం లో జరిగిన క్రీడలు ఎంతో ఆనందాన్నిచ్చాయని భవిష్యత్తులో కూడా పోలీస్ ప్రెస్ మధ్య స్నేహపూర్వక క్రీడలు నిర్వహించు కుందామని అన్నారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి మాట్లాడుతూ మండలంలో తొలిసారిగా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం సంతోషకరంగా ఉందనీ అన్నారు.క్రీడలు మానసిక ఒత్తిడి తగ్గించి ఉల్లాసాన్నిస్తాయని అన్నారు.ఈ క్రికెట్ టోర్నమెంట్లో



మధిర ఎస్సై మహమ్మద్ రఫీ ,హెడ్ కానిస్టేబుల్ అద్దంకి ఆనంద్, చంద్రశేఖర్, స్టేషన్ పోలీస్ సిబ్బంది, ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు కందుల పాపారావు మరీ వీరబాబు తోటకూర వెంకటేశ్వర్లు గ్రామ యూత్ పాల్గొని వీక్షించడం జరిగింది. పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**నేటి ఫోకస్ న్యూస్ మిర్యాలగూడ ఫిబ్రవరి 5 :** కృష్ణా ప్రాజెక్ట్ లను కేంద్రానికి అప్పగించి తెలంగాణకు అన్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా నందిపహాడ్ జంక్షన్లో సి.ఏం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



చేశారు. మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ఆద్వర్యంలో సి.ఏం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి అనంతరం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి, జిల్లా రైతు బంధు సమితి మాజీ అద్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, యువ నాయకులు గుత్తా అమిత్ రెడ్డి, నల్లమోతు సిద్దార్థ, బిఆర్ఎస్ నాయకులు కుందూరు వీరకోటి రెడ్డి, అంగోతు హాతీరాం నాయక్, మండల పార్టీ అద్యక్షులు పాలుట్ల బాబయ్య, మట్టపల్లి సైదులు యాదవ్, తెలంగాణ విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శి ఏం.డి షోయబ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ సత్తా చూపాలి

**నేటి ఫోకస్ న్యూస్ మిర్యాలగూడ ఫిబ్రవరి 5 :** పార్లమెంట్ ఎన్నికల్లో యూవజన కాంగ్రెస్ సత్తా చూపాలి. అని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. నల్లగొండ పార్లమెంటు ఇంచార్జి కొర్ర రాంసింగ్ నాయక్ అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఉపఅధ్యక్షుడు ఇమ్రాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పథకాలపై ఇంటింటా ప్రచారం చేయాలని కోరారు. అదేవిధంగా యువ సమ్మేళనం కూడా ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మ రెడ్డిని తన క్యాంప్ కార్యాలయంలో కలిసి పార్లమెంట్ ఎన్నికలో యూవజన కాంగ్రెస్ చేపట్టే కార్యకమలను వివరించారు. ఈసమావేశంలో మిర్యాలగూడ నియోజకవర్గ ఉపఅధ్యక్షుడు ఇమ్రాన్, శివకుమార్ నాయక్, అజయ్ కుమార్, కుక్కల సురేష్, కిరణ్, శివ చరణ్, శివ, మున్న తదితరులు పాల్గొన్నారు.



# మరింత అభివృద్ధి చేసి చూపిస్తా

## ● ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్ :** మల్లాపూర్ డివిజన్ పరిధిలో నగర్ కమాను వద్ద నూతన భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ కి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉప్పల్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని అదేవిధంగా ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి మరియు కాలనీవాసులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# బీసీ నాయకుల ముఖ్య సమావేశం



**ఉమ్మడి మెదక్ జిల్లా, నేటి ఫోకస్ న్యూస్:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ మోహన్ ఆధ్వర్యంలో జరిగిన బిసి నాయకుల అత్యవసర సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామని సుదర్శన్ నేత హుస్నాబాద్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాయికోడ్ %ఇ% రోడ్ లో మధ్యాహ్నము 2-00 %జూఎ% గంటలకు సభ నిర్వహించడం జరుగును. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అత్యవసర సమావేశంలో జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఇంచార్జ్ మోహన్ మాట్లాడుతూ ఫిబ్రవరి 7వ తారీకు బుధవారం రోజున రాయికోడ్ మండలంలో జహీరాబాద్ అసెంబ్లీ బీసీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహిస్తున్నామని ఈ సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామని సుదర్శన్ నేత ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని కావున జహీరాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు హాజరు కావలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ అసెంబ్లీ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఇన్చార్జి మోహన్, అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు గోపాల్, అసెంబ్లీ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేష్, జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పెద్దమందడి ఎస్ఐగా శివకుమార్

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):** పెద్దమందడి ఎస్సైగా శివకుమార్ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన హరి ప్రసాద్ సాధారణ బదిలీల్లో భాగంగా గోపాల్పేట పోలీసు స్టేషన్ కు బదిలీ అయ్యారు. రేవల్లి ఎస్ఐగా విధులు నిర్వహించిన శివకుమార్ పెద్దమందడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా రాజ్యాంగబద్ధంగా విధులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెంటన్న యాదవ్, మోజర్ల మాజీ సర్పంచ్ గట్టు మన్యం ల ఆధ్వర్యంలో పలువురు ఆయనకు శాలువాకు కప్పి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

